29న గుంటూరులో దూదేకుల సింహ గర్జన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్ర ప్రదేశ్ దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దూదేకుల హక్కుల కోసం చట్టసభలలో దూదేకుల సంఘీయుల ప్రవేశం కోసం తలపెట్టిన దూదేకుల సింహగర్జనను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రాయల్ బాబు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన గుంటూరు నగరంలోని పొన్నూరు రోడ్డు ఆంధ్ర ముస్లిం కళాశాల లో ఉదయకుల సింహ గర్జన మహాసభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సింహ గర్జన సభల కరపత్రములు వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది అన్నారు. ఈ సభలోజనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు దూదే కుల వారికి చట్టసభలలో తగిన ప్రాధాన్యతను కల్పించాలని, అలాగే అధికారంలో భాగస్వామ్యం ఇవ్వాలని చర్చించడం జరుగుతుందన్నారు. మైనార్టీ పదవులలో వర్గీకరణ దామాషా ప్రకారం దూదేకుల వారికి పదవులు బడ్జెట్ తప్పనిసరిగా ఇవ్వాలని, ఏ రాజకీయ పార్టీ అయితే దూదేకులను విస్మరిస్తుందో ఆ పార్టీని ఓడించడానికి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ దూదేకుల సింహ గర్జన సభకు రాష్ట్ర నలుమూలల నుంచి దూదేకుల ఒదరూ విచ్చేసి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు చిన్న రాజా, ఏపీ హుస్సేన్, రాష్ట్ర యూత్ అధికార ప్రతినిధి కమల్ భాష, జిల్లా నాయకులు చెన్నకేశవులు, దస్తగిరి, బాబయ్య, సాయి మౌలాలి, హుస్సేన్, చిన్న రాయుడు, కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమంగా జైల్లో ఉంచారని మనస్థాపంతో ఆగిన గుండె

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి చంద్రబాబును ఇబ్బంది పెడుతున్నారన్న కారణంతో ఆవేదనకు లోనై గుండె ఆగి మృతి చెందిన తెలుగుదేశం పార్టీ వీరాభిమాని. కడప నగరం 45 డివిజన్లోని చెమ్మూమియా పేటలోని హరిజన వాడలో నివాసం ఉంటున్న వరద చినరాయుడు చంద్రబాబు అరెస్టును జీర్ణించుకోలేక గుండె నొప్పితో మృతి చెందారని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ తెలియజేశారు. తెలుగుదేశం పార్టీలో ఎంతో క్రమశిక్షణతో ఉంటూ డివిజన్లో జరిగే పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ ఉండేవాడని చంద్రబాబు అరెస్టయినప్పటి నుండి మనస్థాపం చెంది ఎప్పుడెప్పుడు జైలు నుంచి బయటికి వస్తాడా అని ఎదురు చేస్తూ టీవీ దగ్గరే 24 గంటలు ఉండేవాడని అలాంటి వ్యక్తి గుండెపోటుతో మరణించడం పార్టీకి తీరనిలోటని తెలియజేశారు. అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

జగన్‌రెడ్డి అక్రమ కేసులకు భయపడేది లేదు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాజీ సీఎం చంద్రబాబు నాయుడుపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయ పడేది లేదని ప్రజాక్షేత్రంలో అమీతుమీ తేల్చుకుంటామని ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ బీసీసెల్ అధ్యక్షుడు తమ్మిశెట్టి అయ్యవారయ్య అన్నారు. గురువారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ సీఎం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి నెలరోజులు కావస్తున్నా భయపడే ప్రసక్తే లేదని చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని టీడీపీకి అండగా నిలబడిన కార్యకర్తలకు, నాయకులకు పార్టీ శ్రేణులకు పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు నాయుడు దాదాపుగా నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడుగా జీవించారని జగన్ ఓటమి భయంతో వ్యవస్థలన్నింటినీ అడ్డుపెట్టుకొని చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి రాజకీయ కక్ష సాధిస్తున్నారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్, ఇన్నర్ రింగురోడ్డు, ఫైబర్‌గ్రిడ్ అంటూ దాని తరువాత ఎన్నో కేసులు పెడుతున్నారన్నారు. టీడీపీ హయాంలో 6లక్షల కోట్ల అవినీతి జరిగిందంటూ సీఎం జగన్‌తో సహా వైసీపీ నేతలు నోరెత్తుకొని వాగుతున్నారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లయినా వంద రూపాయలు కూడా అవినీతి చూడలేక కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా సిగ్గుశరం లేకుండా కేసులు పెట్టడం వ్యవస్థలను అడ్డుపెట్టుకొని సీఐడీ లాయర్లు చంద్ర బాబును కావాలనే ఇబ్బందులకు గురిచేస్తున్నారని దీనికి పై కోర్టు ఉందని అక్కడ ధర్మయుద్ధం గెలుస్తుందని 2024లో ఆ యుద్ధం జరుగుతుందని అప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యమని వైసీపీ నాయకులు జైలుకు వెళ్లడం తథ్యమని ఆయన జోష్యం చెప్పారు. రాజంపేట నియోజకవర్గంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గం అసెంబ్లీ టీడీపీ ఇన్‌చార్జి బత్యాల చెంగల్‌రాయుడు నాలుగున్నరేళ్ల నుంచి నిరంతరంగా పార్టీ కోసం కృషి చేస్తూ కార్యకర్తలకు అండగా ఉంటున్నారని ఇలాంటి నాయకుడిని మేము ఎప్పుడు చూడలేదని ఇలాంటి నాయకుడు మాకు రాజంపేటకు అవసరమైని వచ్చే ఎన్నికల్లో బత్యాలను ఎమ్మెల్యేగా గెలిపించుకొని చంద్రబాబుకు గిఫ్టుగా ఇస్తామని ఆయన తెలిపారు.

పేదలపై విద్యుత్ చార్జీల భారం : సీపీఐ

విశాలాంధ్ర- బి కొత్తకోట: కేంద్రంలోని మోడీ సర్కార్, రాష్ట్రంలోని జగన్ సర్కార్ లు రెండూ కూడా కుమ్మక్కయి విద్యుత్ చార్జీలను పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టీ.కృష్ణప్ప,నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి లు ఘాటుగా విమర్శించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా,పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలనే డిమాండ్ మీద,వామపక్ష పార్టీల పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "ప్రజా చైతన్య ప్రచార" కార్యక్రమంలో భాగంగా, సిపిఐ బి కొత్తకోట మండల సమితి ఆధ్వర్యంలో, బేస్తవారం ఉదయం 11:30 గంటలకు స్థానిక జ్యోతి చౌక్ నందు ప్రచార కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూబీగత సంవత్సరం కరెంటు చార్జీలు పెంచి 1400 కోట్ల రూపాయల భారం ప్రజలపై మోపారని,స్లాబులు కూడా మార్చేశారని,ప్రజల కళ్ళు కప్పి గత 15 ఏళ్ల నుండి వాడుకున్న కరెంటుకు అప్పుడే బిల్లులు కట్టినప్పటికీ మళ్లీ సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా 6 వేల కోట్ల భారం వేశారని ఆవేదన చెందారు. రాష్ట్రంలో గత నాలుగేళ్లలో 25 వేల కోట్ల విద్యుత్ బారాలు ప్రజలపై మోపారని,మోదీ ప్రభుత్వ ఆదేశాలకు తలొగ్గిన జగన్ ప్రభుత్వం ఇక ప్రతి నెల వంటగ్యాస్ లాగానే కరెంటు చార్జీలు పెంచడానికి ఆదేశాలు జారీ చేశారని,కరెంటు చార్జీలే కాకుండా ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, సర్ చా ర్జీలు,విద్యుత్ సుంకం, సర్దుబాటు చార్జీలు ఇలా రకరకాల పేర్లు పెట్టి జనాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారని వాపోయారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడే వారందరికీ ఉచిత విద్యుత్ ఇస్తానని మాట ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి "మాట తప్పి! మడమ తిప్పారని" విమర్శించారు. సీనియర్ నాయకులు ఎస్. బషీర్ ఖాన్,జి.రఘునాథ్ లు మాట్లాడుతూబీ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా బాదుడే బాదుడనే రాగాలు తీశారని,ఇప్పుడు జగన్ మార్కు బాదుడు బాదుతున్నాడని అన్నారు. కార్పొరేట్ల దోపిడీని ఆపి, ప్రభుత్వాల అవినీతిని అరికడితే కరెంటు చార్జీలు పెంచకుండా ఎలా తగ్గించవచ్చునో విద్యుత్ నియంత్రణ మండలిలో వామపక్షాలు ఇతర ప్రజా సంఘాల ప్రతినిధులు పలుసార్లు రాతపూర్వకంగా వివరించిన కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం పట్టలేదని,ఇక ప్రజలే ప్రభుత్వంపై పోరు చేయాల్సిన తక్షణ అవసరమున్నదని,మరో విద్యుత్ ఉద్యమానికి ప్రజానీకం సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఎం. అష్రఫ్ అల్లి,ఎస్. తంబయ్య శెట్టి,పి. నారాయణస్వామి, గంగులప్ప,దుమ్ము.బాబు, పి.మంజునాథ్,ఎం. చంద్రశేఖర్,కిట్టన్న,సోము, గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

హిందూపురంలో జరగబోవు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు

విశాలాంధ్ర- మదనపల్లి : మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ రంగంలో చాలీచాలని వేతనాలతో ఇంజనీరింగ్ విభాగ కార్మికులు రెవెన్యూ ఒప్పంద సిబ్బంది పార్కు కూలీలు స్కూల్ స్వీపర్లు పనిచేస్తున్నారని వీరిని వర్తించట్లేదు, మున్సిపల్ స్కూల్ శ్రీపురం ఎన్ఎంఆర్లుగా గుర్తించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానాలకు మాత్రమే పర్మినెంట్ చేస్తామంటూ కల్లబొల్లి మాటలు చెప్పి దగా చేస్తున్నారని ఆరోపించారు. గత సమ్మెలో రాష్ట్ర ప్రభుత్వం చర్చలలో వీరికి టెక్నికల్ వేతనాలు పిఆర్సి ప్రకారము అందజేస్తామని చెప్పి అందుకు ఫైనాన్సు శాఖకు నివేదికలు పంపుతున్నామని పంపామని కంటి తుడుపు మాటలు చెబుతూ ఆచరణలో వీరికి తీవ్రమైన అన్యాయం చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒప్పంద సిబ్బందిని పర్మినెంట్ చేసినటువంటి రాష్ట్ర ప్రభుత్వం పొరుగు సేవల సిబ్బందిని మాత్రం వివక్షతతో చూడడం సరైనటువంటి విధానం కాదన్నారు. ఈ దశలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 13000 మంది ఇంజనీరింగ్ విభాగ పొరుగు సేవల సిబ్బంది టౌన్ ప్లానింగ్ రెవెన్యూ డిపార్ట్మెంట్లలో పనిచేసేవారు స్కూల్ స్వీపర్లు పార్కు కూలీలను ఐక్యం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా బలమైన ఉద్యమాలు నిర్మించడమే ఏకైక మార్గమని అందుకు అనుగుణంగా అక్టోబర్ 15న రాష్ట్ర సదస్సు కార్యాచరణ చేస్తున్నాం అన్నారు, ఈ సదస్సుకు సన్నద్ధమవుతున్నామని కనుక జిల్లాలోని మున్సిపల్ రంగం లో పనిచేస్తున్న టెక్నికల్ సిబ్బంది పెద్ద ఎత్తున హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్ కుమార్ మాట్లాడుతూ గత పిఆర్సి లో బేసిక్ పే ఆధారంగా ఒప్పంద సిబ్బందికి ఆరువేల రూపాయలు వేతనం కోల్పోయామని తిరిగి ఇప్పుడు ప్రకటించే నూతన పిఆర్సి కమిటీ లోనైనా ధరలకు అనుగుణంగా పి ఆర్ సి ని తప్పకుండా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ఏండ్ల తరబడి మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి స్కూల్ స్వీపర్లను ఎంఎంఆర్లుగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం కమిటీలను కిందికి పంపాలని లేని పక్షంలో స్కూల్ స్వీపర్లచే విధులు బహిష్కరణ చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్ శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సమావేశంలో జిల్లా కార్యవర్గ కార్యదర్శి మస్తాన్ కోశాధికారి సంజీవ్ ఉపాధ్యక్షులు ఇంద్రాణి సహాయ కార్యదర్శి వరప్రసాద్ నాగరాజు కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

వెలుగు సంస్థలో ప్రపంచ దృష్టి దినోత్సవ

విశాలాంధ్ర -మదనపల్లి : మినిస్ట్రీ అఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ మరియు నేషనల్ ట్రస్ట్ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం అక్టోబర్ రెండొవ గురువారం నాడు ఈ ప్రపంచ దృష్టి దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని నిర్ణయించింది . అందుకు గాను వెలుగు సంస్థ దృష్టి లోపం ఉన్న చిన్నారులతో కలసి ఈ ప్రపంచ దృష్టి దినోత్సవంను ఘనంగా జరుపుకోవడమైనది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెలుగు కన్వీనర్ . భాగ్యలక్ష్మి మరియు వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి విచ్చేశారు . మొదటగా వెలుగు సిబ్బంది స్వీటీ ముఖ్య అతిథులను మరియు వెలుగు సిబ్బందిని వేదిక పైకి ఆహ్వానించారు . శరీరానికి దీపం కన్ను అని , దీపం లేకుంటే అంతా అధకారమని కనుక మన రెండు కన్నులను జాగ్రత్తగా చూసుకోవాలని , సిబ్బంది చేత మరియు పిల్లల చేత కొన్ని దృష్టికి సంబంధించిన చిన్న చిన్న వ్యాయామాలను చేసి వారి చేత చేయించారు . ప్రతి ఒక్కరిలో మనం మంచి ని మరియు గొప్ప విశిష్టతలను చూడాలని తెలిపారు . తరువాత వెలుగు సిబ్బంది శ్రీజ మాట్లాడుతూ ఇప్పుడున్న డిజిటల్ కాలంలో ప్రతి ఒక్కరు సెల్ ఫోన్స్ కి బానిస అయిపోయారని , దాని వాళ్ళ కళ్ళ సమస్యలు ఎన్నో వస్తున్నాయని , ముందు ముందు చూపును కోల్పోయే ప్రమాదం ఉందని కనుక కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవాలని , సరైన ఆహారం మరియు వ్యాయామం ద్వారా సమస్య రాకుండా చేసుకోవచ్చని తెలిపారు .కళ్ళ సమస్యతో బాధపడుతున్న వెలుగు విద్యార్థి తరుణ్ గీతాలాపన చేసి ప్రతి ఒక్కరిని అలరింపజేశాడు . ఈ కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి , వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి గారు , వెలుగు సిబ్బంది స్వీటీ , శ్రీజ గారు , చిన్నారులు , వృద్దులు మరియు సిబ్బంది పాల్గొన్నారు .

ఎన్నికల ముందే మహిళా రిజర్వేషన్ అమలు చేయాలి

విశాలాంధ్ర రైల్వేకోడూరు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 33 శాతం మహిళా రిజర్వేషన్ లను రాబో యే ఎన్నికల ముందే అమలు చేయాలని ఎపి మహిళా సమాఖ్య అన్న మయ్య జిల్లా అధ్యక్షురాలు మర్రి సుమిత్రమ్మ డిమాండ్ చేసింది.గురువారం ఓబులవారిపల్లి మండలంలో ఎపి మహిళా సమాఖ్య నియోజకవర్గ సహాయ కార్యదర్శి పట్రా వరమ్మ అద్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ లు 10 సంవత్సరాల తరువాత అమలు చేస్తామని మోడి మహిళలకు మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.చట్ట సభలలో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని 27 సంవత్సరాల పాటు అలుపెరగని పోరాటాలు చేశామన్నారు.ఉభయ సభల జాయింట్ సెలక్షన్ కమిటీ చైర్మన్ గీతా ముఖర్జీ రాష్ట్రాలన్ని పర్యటించి 12 సెప్టెంబర్ 1996 న మహిళా బిల్లు ప్రవేశ పెట్టారన్నారు.పార్లమెంట్ లో 542 మంది సభ్యులు ఉంటే మహిళలు కేవలం 75 మంది మాత్రమే ఉన్నారన్నారు.రాష్టంలో 175 మంది ఎమ్మెల్యేలు ఉంటే 14 మంది మాత్రమే ఉన్నారన్నారు.ఈ సమావేశంలో ఎపి మహిళా సమాఖ్య నియోజకవర్గ సహాయ కార్యదర్శి మరస కృష్ణవేణి, ఓబులవారిపల్లి సిపిఐ మండల కార్యదర్శి సి నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ధర్మరక్షణ కోసమే శౌర్య జాగరణ యాత్ర

విశాలాంధ్ర-గాలివీడు: దేశంలోని గ్రామ సీమలన్నింటిని జాగృతం చేసేందుకే 'శౌర్య జాగరణ యాత్ర' చేపట్టిందని మండల బీజేపీ శాఖ అధ్యక్షుడు గొట్లమిట్ట శ్రీనివాసుల రెడ్డి పేర్కన్నారు.గురువారం గాలివీడు మండల కేంద్రం కు యాత్ర చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో యువతను జాగృతం చేసేందుకు భజరంగ్ దళ్ యాత్రలు బయలుదేరాయిని అన్నారు. కులాలకు అతీతంగా ప్రతి హైందవ సోదరుడు యాత్రలను ఆదరించి దేశ రక్షణకు కంకణం కట్టాలని విశ్వహిందూ పరిషత్ పిలుపునిచ్చిందన్నారు.. దేశంలోని యావత్ యువతను మేల్కొలిపేందుకు గాను విశ్వహిందూ పరిషత్ - భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో 'శౌర్య జాగరణ యాత్ర' చేపట్టడం నేడు అత్యవసరమని పేర్కొన్నారు.ఈ దేశ సమగ్రతకు పెనుముప్పుగా సంక్రమిస్తున్న పలు ప్రమాదకర విషయాలపై యువతను మేల్కోల్పడం.. ఈ దేశ పౌరులందరూ సమానమే అయినప్పుడు, సమన్యాయం కోసం పోరా డాలనే విషయాలు అవగాహన పరచడం అవసరమని అభిప్రాయాన్ని వెల్లడించారు. రాజ్యాంగంలోని హక్కులు పొందడంతో పాటు, దేశ భద్రతను బాధ్యతగా మసులుకోవడం యువత కర్తవ్యమని తెలిపారు. దేశంలోని అనేక విషయాలను, పూర్వ చరిత్రను అవగాహనపరిచి యువతను జాగృతం చేసేందుకే భజరంగ్ దళ్ 'శౌర్య జాగరణ యాత్ర' ప్రధాన లక్ష్యమని అన్నారు.ఇప్పటికే సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 14 వరకు అన్నమయ్య జిల్లా లోని 15 రెవెన్యూ మండలాల్లో వి హెచ్ పీ శాంతి యుతంగా నిర్వహిస్తోందని అన్నారు. 14 వ తేదీ రామాపురం మండలం గంగనేరు ప్రాజెక్టు సమీపం లోని గుత్తి మారయ్య కొండ దగ్గర గల శ్రీ వేంకటేశ్వర స్వామి పాదాల దగ్గర ముగుస్తుందని తెలిపారు.

స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-బద్వేల్ : స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బాలాయపల్లెలో ఉన్న డంపింగ్ యార్డ్ దగ్గర ఎఐటియుసి అధ్యక్షులు జీఎల్ నరసింహ కార్మిక సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్మికులకు కనీసం మౌలిక సదుపాయాలు కూడా చేయకుండా వారి చేత వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని వారు అన్నారు బద్వేల్ నియోజకవర్గ ప్రాంతాలలో ఉన్న స్వచ్ఛభారత్ కార్మికులకు 18 నెలలు వేతనాలు ఇవ్వకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్యని ఇన్ని నెలలు వేతనాలు ఇవ్వకపోతే వారు వారి కుటుంబం ఎలా జీవనం సాగిస్తుందని వారు హెచ్చరించారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలి.స్వచ్ఛభారత్ కార్మికులకు వేతనం 6000 నుండి 10,000 రూపాయలకు పెంచుతూ జీవో నెంబర్ 680 ప్రకారంగా 15వ ఫైనాన్స్ నుండి ఇస్తామన్నారు ఇంతవరకు ఇవ్వలేదు..వెంటనే పెండింగ్ వేతనాలు పెంచిన వేతనాలతో సహా ఇవ్వాలి స్వచ్ఛభారత్ కార్మికులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలి. సామాజిక చట్టంలో భాగంగా పని భద్రత కల్పించి,పీ.ఎఫ్,ఈ. ఎస్. ఐ సౌకర్యాలు కల్పించాలి. రాజకీయ వేధింపులు అరికట్టాలన్నారు.

బాల్య వివాహాలు చేసుకుంటే కఠిన చర్యలు: ఆర్డీఓ

విశాలాంధ్ర -రాజంపేట: బాల్య వివాహాలను చేసుకుంటే కఠిన చర్యలు తప్పవని రాజంపేట ఆర్డిఓ రామకృష్ణారెడ్డి, ఉమ్మడి కడప జిల్లా డీసీపీఓ సుభాష్ లు అన్నారు. గురువారం రాజంపేట ఆర్డీవో కార్యాలయ సభా భవనంలో ఆర్డీవో రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శిశు సంక్షేమ, బాల్య వివాహాలపై అన్ని మండలాల తాసిల్దారులు, ఐసీడీఎస్ అధికారులు, పోలీస్ అధికారులతో పాటు స్వచ్ఛంద సంస్థల సభ్యులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా బాల్య వివాహాలపై గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామకృష్ణారెడ్డి, డి సి పి ఓ సుభాష్ లు మాట్లాడుతూ బాల్య వివాహాలను చేసుకోవడం చట్టరీత్య నేరమని, చట్టాన్ని అతిక్రమించి బాల్య వివాహాలు చేసుకుంటే చేసుకున్న వారిపై, చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలిక మరియు 21 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలుడి పెళ్లిళ్లను బాల్య వివాహ నిషేధ చట్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న అమ్మాయి తన వివాహాన్ని రద్దు చేసుకోవాలనుకుంటే తన స్నేహితుడు/గార్డియనుతో పిటిషనును చైల్డ్ మ్యారేజ్ నిషేధ ఆఫీసరుకు ఇవ్వవచ్చని ,అయితే అతను/ఆమె 18 ఏళ్ల వయసు దాటిన తర్వాత పిటిషన్ దాఖలు చెస్తే అప్పుడు వారు సొంతంగా వివాహ రద్దు పిటిషన్ దాఖలు చేసుకోవచ్చు అన్నారు. బాల్య వివాహ పెళ్లి రద్దు జరిగితే, అమ్మాయి తరపున ఇచ్చిన కట్నం డబ్బు, విలువైన ఆభరణాలు తిరిగి అమ్మాయి వాళ్లకు ఇవ్వడం జరుగుతుందని, ఒకవేళ అలా అబ్బాయి తల్లిదండ్రులు ఇవని పక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆమె పునర్వివాహం వరకు నిర్వహణ చెల్లించడానికి ఆమె భర్తకు లేదా అతను 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు వాడైతే అతని తండ్రి/సంరక్షకులకు మధ్యంతర లేదా తుది తీర్పు ఇవ్వవచ్చు అన్నారు.అలాంటి వివాహం ద్వారా ఎవరైనా పిల్లలు జన్మించిన ఉంటే, పిల్లలకి మంచి జరిగే విధంగా సంరక్షణ ఎవరికి ఇవ్వాలనేది కోర్టు నిర్ణయించడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాల నియంత్రణ సాధన కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు. మండల స్థాయిలో, ప్రతి గ్రామంలో బాల్య వివాహాలపై ప్రజలకు అవ గాహన కల్పించడం చాలా ముఖ్యమన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి అధికారులు రివ్యూ మీటింగ్ జరుపుకోవాలని అన్నారు. బాల్య వివాహాలపై ప్రతి గ్రామంలో గోడపత్రాలను అతికించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి, పుల్లంపేట తాసిల్దార్ నరసింహ కుమార్, పెనగలూరు తాసిల్దార్ శ్రీధర్, రాజంపేట మున్సిపాలిటీ మెప్మా సిటీ మిషన్ మేనేజర్ రాజేశ్వరి, తొమ్మిది మండలాల తాసిల్దార్లు, ఐసిడిఎస్ అధికారులు, పోలీసు అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

కృష్ణా జలాలపై కేంద్ర మంత్రి వర్గ నిర్ణయం

రాయలసీమకు మరణం శాసనం లాంటిది

విశాలాంధ్ర-కడప రూరల్ : కృష్ణా జలాల వివాదాలపై ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలకే పరిమితం చేస్తూ కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం తెలంగాణలో ఎన్నికలని దృష్టిలో పెట్టుకొని చేసిన నిర్ణయమని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి శివలు డిమాండ్ చేశారు. దీనిపై గురువారం కడపలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఆందోళనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్గ నిర్ణయాన్ని ఉపసంహరించుకోనేలా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మాట్లాడకపోతే రాయలసీమ ద్రోహిగా మిగిలిపోతారు అన్నారు.కృష్ణ జలాల వివాదాలపై ఏర్పాటైన బాచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు 811, మహారాష్ట్రకు 585 టిఎంసి లు, కర్ణాటక కు 734 టిఎంసి లను ఆయా రాష్ట్రలోని ప్రాజెక్ట్ లావారీగా వినియోగించుకుతున్నాయని, అదేవిధంగా ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు ప్రకారం మిగులు జలాలను దిగువ రాష్ట్రమైనఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వినియోగించుకువాలి,కానీ బ్రిజేష్ ట్రిబ్యునల్ కృష్ణా జలాల్లోని మిగులు జలాలను 448 టిఎంసి గా లెక్కగట్టి మూడు రాష్ట్రల మధ్య పంపిణీ చేసిందని, దీని వలన రాయలసీమ లోని గాలేరు నగరి, హంద్రీ నీవా,తెలుగు గంగ,వెలుగోడు ప్రాజెక్ట్ లకు చుక్క నీరు కూడా అందే అవకాశం లేకుండా పోతుందని, రాయలసీమలోని ఈ ప్రాజెక్ట్‌లు మిగులు జలాల మీదా ఆధారపడి నిర్మించినావి అని అన్నారు. అప్పటి ప్రభుత్వం బచ్చవత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారమే మిగులు జాలాల ను దృష్టిలో పెట్టుకొని రాయలసీమ ప్రాజెక్ట్ లు కట్టరన్నారు. మిగులు జలాల వాడకం పై బ్రిజేష్ ట్రిబ్యునల్ తీర్పు అన్యాయంగా ఉందని సుప్రీం కోర్ట్ లో వాజ్యం నడుస్తున్నాడని అయితే ఈ సందర్బంలో తెలంగాణా లో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర మంత్రి వర్గం బ్రిజేష్ ట్రిబ్యునల్ తీర్పును అమలు చేయాలని నిర్ణయించడం రాయలసీమ కు మరణం శాసనం లాంటిదని అన్నారు. ఇప్పటికే వర్షపాతము తక్కువగ ఉండడం, సరైన సాగునీటి ప్రాజెక్ట్ లు లేకపోవడం వలన రాయలసీమలో కరువులతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, నీటి కొరత వలన వ్యవసాయం లేక, పరిశ్రమలకి నీటి లభ్యత లేక ఇక్కడ పరిశ్రమలు కూడా నెలకొల్పలేని పరిస్థితి అని అన్నారు. దీని వలన చదువుకున్న యువత సరైన ఉద్యోగాలు లేక వలసలు వెళుతున్నారని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మంత్రి వర్గ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చైతన్య, ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు చంద్ర, మహేశ్వరెడ్డి, కిరణ్, మహీంద్రా తదితరులు పాల్గొన్నారు.

మంచి నాయకత్వం ఉన్న చోటే అభివృద్ధి: కలెక్టరు

విశాలాంధ్ర-వేంపల్లె: ఎక్కడైనా మంచి నాయకత్వం, మంచి ఆదరణ కలిగిన నాయకుడు ఉన్న చోటే అభివృద్ధి కూడా జరుగుతుందని కలెక్టరు విజయరామరాజు కొనియాడారు. వేంపల్లెలో గురువారం ఆయన పలుప్రాంతాలను పర్యటించారు. ఈ సందర్భంగా వేంపల్లె అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసిన జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డిని ఆయన ప్రశంసిం చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచి నాయకత్వం, ఆదరణ ఉన్న ప్రాంతంలో అభివృద్ధి చేయడానికి అధికారులు కూడా సహకరిస్తారన్నారు. వేంపల్లె అభివృద్ధి విషయంలో రవిరెడ్డి తనతో ఎన్నో మార్లు సంప్రదించారన్నారు. వేంపల్లె మండలం అభివృద్ధి దిశగా పయనించాలన్న రవిరెడ్డి ఆకాంక్ష సరైనదేనన్నారు. ఇప్పటి వరకు అభివృద్ధి పట్ల రవికుమార్‌రెడ్డి అందించిన సేవలు అమోఘమన్నారు. ముమ్ముందు కూడా వేంపల్లెలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రేనేజీ, రోడ్డు విస్తరణ, మరిన్ని నిర్మాణదశలో ఉన్న పనులు డిసెంబరులోపు పూర్తిచేయాలని, ఈ బాధ్యతలు కూడా రవికుమార్‌రెడ్డికి అప్పగిస్తున్నానని కలెక్టరు వెల్లడించారు.

మా ఊరి సినిమా హిట్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందులకు చెందిన హీరో నటించిన మా ఊరి సినిమా హిట్ అయింది. మా ఊరిసినిమా గురువారం విడుదల చేశారు. సినిమా హిట్‌కొట్టడంతో హీరో మహేష్, నిర్మాత మంజూనా ద్‌రెడ్డి (బుల్‌రెడ్డి) ల అధ్వర్యంలో డప్పు వాయిద్యాదల నడుమ అభిమా నులు సంబరాలు జరుపుకున్నారు. కృషి ఉంటే మనుషులు రుషుల వుతారు మహా పురుషులవుతారు ఇల వేల్పులవుతారు అన్న అక్షర సత్యాన్ని హీరో మహేష్ నిరూపించారని ఆయన అభిమానులు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఇరువురు ముద్దుగుమ్మల సన్నివేశంతో సినిమా కామెడీగా నడుస్తుందన్నారు. మంజునాథ్‌రెడ్డి మాట్లాడుతూ పులివెందులకు చెందిన మహేష్ బృందం సభ్యులు మాచిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, పటాన్, యాగంటి రాఘవేంద్రారెడ్డి,, శివారెడ్డిలు ప్రజలను నవ్వించడంలో టిక్‌టాక్ చేస్తూ ఓ మెట్టు పైకెక్కి యూట్యూబ్ స్టార్స్‌గా ఎదగడం అభినందనీయమన్నారు. వీరందరూ ఇప్పుడు చలన చిత్రరంగంలో అడుగు పెట్టడం గొప్ప విషయమన్నారు. సినిమా హిట్ కావడం వెనుక ఎంతో కృషి, పట్టుదల దాగి ఉందన్నారు. ఇదే తరహాలోనే ముమ్ముందు ప్రజల సహకారంతో మరిన్ని సినిమాలను చిత్రీకరిస్తామని హీరో మహేష్ వెల్లడించారు.

మెగా వాకథాన్‌కు అపూర్వ స్పందన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవ సందర్భంగా ఎముకలు, కీళ్ల సంరక్షణకు తీసుకొనవలసిన జాగ్రత్తలు, అవగాహన కొరకు విద్యాసాగర్ హాస్పిటల్, విద్యాసాగర్ ఆర్థరైటిస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'మెగా వాకథాన్' నిర్వహించారు. గురువారం వాకథాన్‌ను మేయర్ సురేష్ బాబు జెండా ఊపి ప్రారంభిం చారు. నగర డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, లయన్స్, రోటరీ క్లబ్ నిర్వాహకులు, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, పుర ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. విద్యాసాగర్ హాస్పిటల్ నుంచి మహావీర్ సర్కిల్ వరకు ప్లకార్డ్స్‌తో వాకథాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ కీళ్ల మార్పిడి నిపుణులు డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ ఎము కలు, కీళ్ల సంరక్షణకు - తొలి దశలో వ్యాధిని నిర్ధారించడం, ఆరోగ్యకరమైన జీవనశైలి, రోజువారీ వ్యాయామం, సమతుల్యమైన ఆహారపు అలవాట్లు, క్వాడ్రిసెప్స్ వ్యాయామాలు కీలకమని పేర్కొన్నారు. ప్రాథమిక దశలోనే వైద్యుని సంప్రదించి దీర్ఘకాలిక సమస్యల నివారణకు అవసరమైన సూచనలు చేశారు. మేయర్ సురేష్ బాబు మాట్లాడుతూ ప్రాచీన కాలంలో మన పూర్వీకులు నడక ద్వారానే అన్ని పనులు పూర్తి చేసేవారని తెలిపారు. కనుక వారికి ఆరోగ్యకరమైన జీవనశైలి ఉండేదని చెప్పారు. ప్రతి ఒక్కరూ నడవడానికి వ్యాయామం చేయటానికి కొంత సమయం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు పోతల వెంకటరామిరెడ్డి, ఇంటాక్ కన్వీనర్ చిన్నపరెడ్డి, లైన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ రంగనాథరెడ్డి, బాల ఎల్లారెడ్డి, నాగమణి రెడ్డి పాల్గొన్నారు.

15 నుండి దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఈనెల 15 నుండి అమ్మవారి శాల వీధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ స్థానంలో దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ బెస్త వేముల రామ మహేష్, కోశాధికారి కాంబోజి గోపాలకృష్ణ, కడప ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మునగ శ్రీనివాస్ కుమార్, సహాయ కార్యదర్శి చింతకుంట పుల్లయ్యలు తెలిపారు. గురువారము స్థానిక అమ్మవారి శాల వీధిలోని వాసవి కళ్యాణ మండపంలో వారు పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూ మొదటి రోజు ఆదివారము దీక్ష బంధన్ అలంకారము, రెండో రోజు సోమవారము శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారము, మూడవరోజు అన్నపూర్ణాదేవి అలంకారము నాలుగవ రోజు గజలక్ష్మి దేవి అలంకారము అదే అదే విధంగా ఐదవ రోజు 19 గురువారము శ్రీ మోహిని దేవి అలంకారము 20వ తేదీ సరస్వతీ దేవి అలంకారము తేదీ 21వ తేదీ త్రిపుర సుందరి దేవి అలంకారము, 22వ తేదీ మహిషాసుర మర్దినిదేవి అలంకారము ఉంటుందని తెలిపారు. 23 తేదీ సోమవారము విజయ దశమి కనుక ఉదయం శత చండీ హెూమం 9 10 నిమిషములకు పూర్ణాహుతి పంచామృతాభిషేకం సాయంత్రం మూడు గంటలకు శమీ దర్శనము రాత్రి 9 గంటలకు గ్రామోత్సవము ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు చందులూరు రాంప్రసాద్ జూటూరు వాసుదేవుడు చిట్టి కృష్ణ తోటం శెట్టి కృష్ణమూర్తి శ్రీనివాస్ గుప్తా వీఆర్ఎస్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర- పులివెందుల: గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్ ఉద్దేశమని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనో హర్‌రెడ్డి అన్నారు. పట్టణ పరిధిలోని శ్రీరామా టెంపుల్ సచివాలయ పరిధిలో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన వైఎస్ మనోహర్ రెడ్డికి ఆ ప్రాంత ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గోపీవిహార్, నగరిగుట్ట తదితర ప్రాంతాలల్లో పర్యటించి అక్కడ సమస్య లనను తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వర ప్రసాద్, చిన్నప్ప, క్లస్టర్ కన్వీనరు హాలు గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్లు లక్ష్మీప్రసన్న, కోడి రమణ, పార్నపల్లె కిశోర్, సిద్దయ్య, డేనియల్, ఖాదర్, రవి జెసిఎస్ కన్వీనరు చంద్రమౌళి, దాసరి చంద్రమౌళి, నరసింహారెడ్డి, అజయ్, పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుని నియామకం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం (కేకేసీ) రాష్ట్ర అధ్యక్షునిగా చెప్పలి పుల్లయ్య నియమితులయ్యారు. బుధవారం ఢిల్లీలో కార్మిక విభాగం జాతీయ అధ్యక్షుడు ఉదిత్ రాజు చేతులమీదుగా నియామక పత్రం అందజేశారు. కడప జిల్లాకు చెందిన చెప్పలి పుల్లయ్య కాంగ్రెస్ పార్టీలో పలు రకాల పదవులకు బాధ్యత వహించారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా, తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్గా, పాత కార్మిక విభాగం జిల్లా అధ్యక్షునిగా పనిచేసి పార్టీ పెద్దల మెప్పు పొందారు. ఇప్పుడు కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన పుల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టపడి పనిచేసే వారిని ఎప్పుడు మర్చిపోదని దానికి తానే నిదర్శనం అని తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యత ఇచ్చిన జాతీయ అధ్యక్షుడు ఉదిత్ రాజు, కార్మిక విభాగం జాతీయ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్చార్జి మమతాకి కృతజ్ఞతలు తెలిపారు. తనకు రాష్ట్ర పదవి రావడంలో సపోర్ట్ చేసిన, మరియు పార్టీలో కష్టపడే ఎంతోమంది యువతకు సపోర్ట్ చేస్తున్న ఏపీసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకి, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్కి, మాజీ రాజ్యసభ సభ్యులు రాష్ట్ర మీడియా చైర్మన్ తులసీ రెడ్డికి రుణపడి ఉంటానని తెలిపారు. తన సొంత జిల్లాలో అన్ని విషయాల్లో తన అండగా నిలిచిన కడప నగర అధ్యక్షులు వై. విష్ణు ప్రీతమ్ రెడ్డికి, తనతో పాటు కార్మిక విభాగంలో కష్టపడి పనిచేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని ఆయన తెలిపారు. తొందరలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్మిక విభాగం జిల్లా కమిటీలు రద్దుచేసి నూతన కమిటీలు నియమిస్తామని పేర్కొన్నారు. కార్మిక విభాగాన్ని రాష్ట్రవ్యాప్తంగా భలోపేతం చేసి, పెద్దలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కాకుండా కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం పొందడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

సంతృప్త స్థాయిలో ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడంతో పాటు.. ప్రజల నుండి అందే ఫిర్యాదులకు సంతృప్తి కరమైన పరిష్కారాన్ని అందించేలా చర్యలు చేపట్టాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి నుండి..భూ రీ సర్వే,జాతీయ రహదారుల లాండ్ అక్విజేషన్,ఈ క్రాప్ బుకింగ్స్,ఖరీఫ్ పంటలు,రైతుల రుణాలు, ప్రాధాన్యత భవనాలు,జల్ జీవన్ మిషన్,జగనన్నకు చెబుదాం, గ్రామ/వార్డు సచివాలయాలు, స్పందన గ్రీవెన్స్ తదితర అంశాలపై.. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా.జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి.. అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు.. జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, డిఆర్ఓ గంగాధర గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విసి ద్వారా.. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా.జవహర్ రెడ్డి మాట్లాడు తూ... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జగనన్న కాలనీలలో చేపట్టిన ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందాలనే లక్ష్యం మేరకు అధికారులు నిబద్ధత, బాధ్యతతో పని చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు సకాలంలో బిల్లులు అందేలా. చూడాలన్నారు. సచివాలయ బిల్డింగులు, వైయస్సార్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇంకా వివిధ ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై చీఫ్ సెక్రటరీ జిల్లాల కలెక్టర్ లు, జెసిలు, జిల్లా అధికారులతో సమీక్షించారు. సిఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సూచనలు, ఆదేశాల మేరకు.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు.. ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందాలని, ప్రజల నుండి అందే స్పందన అర్జీలకు వేగవంతంగా, సంతృప్తి కరంగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. జిల్లాలో భూ రీ సర్వే ఫేస్ -1కింద 86 గ్రామాల్లో ఫేస్ -2 కింద 99 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి భూ హక్కు పత్రాలు పంపిణీ చేశామన్నారు. భూ రీ సర్వే ఫేస్ 3 కింద 100 గ్రామాల్లో ఎక్కడ పెండింగ్ లేకుండా,గ్రౌండ్ ట్రూతీంగ్,గ్రౌండ్ వాలిడేషన్ చేసి,స్టోన్ ప్లాంటేషన్ పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ, భూ రికార్డుల స్వచ్ఛీకరణ పనులను అన్ని జిల్లాల్లో వేగవంతం చేయాలన్నారు. గ్రామ సచివాలయాలు, ఆర్.బి.కె, హెల్త్ క్లినిక్ లు స్టేజ్ కన్వర్షన్ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించే దిశగా.. మండల స్థాయిలో "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరిస్తున్నామని తెలిపారు. అన్ని అంశాల్లో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించేందుకు అధికారులందరూ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో.. డ్వామా పిడి యదు భూషణ్ రెడ్డి, డి.పి.ఓ ప్రభాకర్ రెడ్డి, డిఆర్డీఏ, ప్రాజెక్టు డైరెక్టర్ ఆనంద్ నాయక్,సర్వే ఏడి మురళీ కృష్ణ, డి.సి.ఓ సుభాషిణి, ఆర్డబ్ల్యూఎస్ ఈరన్న, వ్యవసాయ శాఖ జేడి నాగేశ్వరరావు,సీపీఓ వెంకట రావు, అనిమల్ హస్బెండరీ శాఖ అధికారిని శారదమ్మ,పీఆర్ ఎస్.ఈ శ్రీనివాసులురెడ్డి, ఇతర జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వామ్మో..ధూళి..!

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధి రైల్వే గేటు అటువైపు ప్రాంత మైన వినాయ కనగర్, సున్నపు బట్టీల వీధి ప్రాంతాలకు చెందిన నివాసితులు దుమ్ము, ధూళితో నిత్యం నరకం అనుభవిస్తున్నారు. రైల్వే ఓవర్బ్రిడ్జికి ఇరువైపులా రోడ్లపై పెద్ద ఎత్తున దుమ్ము పేరుకుపోవడంతో వాహనాల రాకపోకల సమయంలో దుమ్ము ధూళిగా మారి ఆ ప్రాంతమంతా నిండుకుంటోంది. ఫలితంగా అక్కడి నివాసి తులు పలు రకాల వ్యాధులకు గురవుతున్నారు. ఈ సమస్యపై ఇదివరకే అక్కడి వారు పలువురు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేదు. రోడ్లను శుభ్రంగా ఉంచేందుకు వీలుగా దుమ్మును తొలగించాల్సి ఉంది. అయితే ఏ కారణం చేతనో సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. గురువారం ఆ ప్రాంతాన్ని పరిశీలించినపుడు వాహనాల రాకపోకల సమయంలో పెద్ద ఎత్తున ధూళి నిండుకున్న దృశ్యాలను ప్రత్యక్షంగా గమనించడం జరిగింది. ఇలాంటి వాతావరణం లో ఆయా ప్రాంతాల నివాసితులు ఆరోగ్యాలతో జీవిస్తారని ఎవరైనా భావిస్తే పప్పులో కాలేసినట్లేనని చెప్పకతప్పదు. ఈ విషయంపై సోమవా రం స్పందన కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్కు ఆ ప్రాంతవాసులు ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తోంది.

పందులను నియంత్రించాలని చైర్మన్కు వినతి

విశాలాంధ్ర - యర్రగుంట్ల : పురపాలిక పరిధిలో విచ్చల విడిగా సం చరి స్తున్న పందులను నియంత్రిం చడం ద్వారా పురప్రజల ఆరోగ్యాలను పరిరక్షిం చాలని కౌన్సిలర్ మహ్మద్ అలీతో పాటు పలువురు గురువారం మున్సి పల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్రెడ్డిని కోరారు. పందులు ఎక్కడ పడితే అక్కడ సంచరిస్తూ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నాయని వారు చైర్మన్కు వివరిం చారు. పందుల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగిన ఘటనలు కూడా ఉన్నాయని గుర్తుకు తెచ్చారు. పందులను కుట్టిన దోమల ద్వారా విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉన్న నేపథ్యంలో వాటిని తప్పక నియంత్రించాల్సిన అవసరం ఉందంటూ వారు చైర్మన్ దృష్టికి తెచ్చారు.

కె.వి పేరెంట్స్ సహకారం అవసరం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని కేంద్రీయ విద్యాలయం పేరెంట్స్ సహకారం ఎంతో అవసరమని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ పేరెంట్స్ అసోసియేషన్ను కోరారు. గురువారం కేంద్రీయ విద్యాలయంలో కేంద్రీయ విద్యాలయ పేరెంట్స్ అసోసియేషన్ కేవీ ప్రిన్సిపాల్ ను మర్యాదపూర్వకంగా కేవీలో కలిశాము. కేంద్రీయ విద్యాలయానికి పేరెంట్స్ అసోసియేషన్ సహకారం తప్పక అందిస్తామని తెలియజేశాము. ఈ కలయికలో కేవీ బస్ రూట్ 1 కన్వీనర్ రమేష్ బాబు,కో కన్వీనర్ మురళీమోహన్, రూట్ 3 కో కన్వీనర్ విశ్వనాథ్, రూట్ 4 కన్వీనర్ పవిత్రన్, కో కన్వీనర్ గంగాధర్, ఇందిరా, అసోసియేషన్ కోశాధికారి జితేంద్ర ప్రిన్సిపాల్ని కలిశారు. త్వరలో కడప కేవీ పరిశీలనకు ఉన్నతాధికారులు వస్తున్నట్లు తెలిసింది.

బోడివారిపల్లెలో వ్యవసాయ పంటల పరిశీలన

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మండలం బోడివారిపల్లె గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగు చేసిన పంటలను గురువారం సంభోదిటీమ్ ఎస్2ఎస్ సభ్యులు పరిశీలించారు. ఆ మేరకు సూపర్ వైజింగ్ బాధ్యతలు చేపట్టిన నవీన్, అశోక్, వెంకటేష్, సీతారామయ్య, రామన్నలతో కూడిన బృందం క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ సాగు విధానాలపై రైతులకు ఉన్న అవగాహన తెలుసుకున్నారు. అనంతరం వారు సింహాద్రిపురం వెళ్లారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజరు వసంతకుమారి, మార్కెటింగ్ సర్టిఫికేషన్ శ్రీనాథ్రెడ్డిలు కూడా హాజరై ప్రకృతి వ్యవసాయంపై వారు సూచనలిచ్చారు. శుక్రవారం సింహాద్రిపురం మండల పరిధిలోని లోమడ గ్రామ పరిధిలో పర్యటిస్తామని వసంతకుమారి ఈ సందర్భంగా వెల్లడించారు.

సతీష్రెడ్డి సత్తా ఏమిటో చూపిస్తాం

విశాలాంధ్ర-వేంపల్లె: రాగల ఎన్నికల్లో శాసన మండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్రెడ్డి సత్తా ఏమిటో చూపిస్తామని టీడీపీ పలువురు బహిష్కృత నాయకులు పేర్కొన్నారు. ఇటీవల సతీష్రెడ్డిపై ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వేంపల్లెలో టీడీపీ బహిష్కృత నాయకుల ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆత్మీయ సమావేశం పేరిట నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ సతీష్రెడ్డి పట్టుదల, శ్రమ వల్ల కృష్ణాజలాలను పులివెందులకు తీసుకొచ్చారన్నారు. దశాబ్దాల తరబడి టీడీపీ కోసం అలుపెరగని పోరు సాగించారన్నారు. అటువంటి నాయకుడిపై పలువురు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. రాగల ఎన్నికల్లో తమ సత్తా ఏమిటన్నది నిరూపిస్తామని వారు వెల్లడించారు.

ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వ భరోసా : ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం తాజాగా ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్యాలకు భరోసా ఇచ్చినట్లు అయిం దని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్రెడ్డి ఉద్ఘాటించారు. గురువారం మండల పరిధిలోని మాలేపాడు గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. తొలుత గ్రామానికి చెందిన పార్టీ శ్రేణులు బాణాసంచా పేలుళ్లతో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. పలువురు దుశ్శాలువలు, పూలమాలలతో ఆయనను సత్కరించారు. శిబిరంలో పాల్గొన్న వారితో ఎమ్మెల్యే కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలను క్షేత్రస్థాయిలో నేరుగా తెలుసు కొని ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అవసరమైన సేవలను అందించడం జరుగుతోందని వివరించారు. ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేస్తోందని గుర్తుచేశారు. ఎంపీడీవో రంతుల్లయ్య సారధ్యంలో కొనసాగిన శిబిరంలో ప్రత్యేక వైద్యులు హేమంత్, పుష్పతో పాటు స్థానిక డాక్టర్లు సాయిచరిత, నాగార్జున, జ్యోత్స్న పాల్గొని చికిత్సలు చేయగా కార్యక్రమంలో మండల తాహసీల్దార్ నాగేశ్వరరావుతో పాటు గ్రామ సర్పంచ్ శకుంతలమ్మ, గ్రామ పంచాయతీ పర్యవేక్షకులు శీలం సుబ్బారెడ్డి, తిప్పలూరు సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఎస్.పుల్లారెడ్డి, భాస్కర్రెడ్డి, పోట్లదుర్తికి చెందిన సుధాకర్రెడ్డి, వెంకటాపురం గ్రామానికి చెందిన వేసీపీ సీనియర్ నేత, కాంట్రాక్టర్ రామచంద్రారెడ్డి, మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల వైద్య ఖర్చులకోసం విరాళాల సేకరణ

విశాలాంధ్ర - వల్లూరు : కడప తాడిపత్రి జాతీయ రహదారిపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థుల వైద్య ఖర్చులకోసం వల్లూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం వల్లూరు నందు విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. గాయపడిన గాయపడిన విద్యార్థులు లక్ష్మీ నరసింహ, మదు గంగయ్య పల్లి ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్నారు. వీరు దూల గంగనపల్లి వద్ద ఉన్నటువంటి కరుణానది అనాధ శరణాలయంలో ఉంటూ చదువుకుంటున్నారు. పాఠశాలకు వెళ్లే సమయంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని విద్యార్థులకు కాళ్లు విరగడం జరిగింది. మానవతా దృక్పథంతో వల్లూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు విరాళాలు సేకరించి గాయపడిన వారి చికిత్స కోసం ఆర్థికంగా తోడ్పడాలని కృషి చేస్తున్నారు.

బోధనేతర సిబ్బందిలేక ఇబ్బందులు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె బాలికోన్నత పాఠశాలలో బోధనేతర సిబ్బందిలేక ఇబ్బందులు పడుతున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నారాయణమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడ పనిచేస్తు బోధనేతర సిబ్బంది బదిలీపై పులివెందుల వెళ్లారన్నారు. అప్పటి నుంచి బోధనేతర సిబ్బంది పోస్టు భర్తీచేయలేదన్నారు. అప్పటి నుంచి విద్యార్థులకు వివిధ రకాల సర్టిఫికెట్లు ఇవ్వడంలోకానీ, ఉపాధ్యాయులు జీతభత్యాలు చెల్లించే విషయంలోకానీ అడ్మిషన్ల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ విసయాన్ని తాము జిల్లా ఉన్నతాధికారులకు కూడా తెలియజేశామన్నారు. పాఠశాలలో ప్రస్తుతం 875 మంది విద్యార్థినీలు ఉన్నారన్నారు. సుమారు 50మంది బోధన, బోధనేతర సిబ్బంది ఉన్నారన్నారు. అలాగే ఇక్కడి పదోన్నతిపై వెళ్లిన జూనియర్ అసిస్టెంటు పోస్టు కూడా ఖాళీగా ఉందన్నారు. కావున జూనియర్ అసిస్టెంటు పోస్టును వెంటనే భర్తీ చేసి, అలాగే బోధనేతర సిబ్బందిని కూడా నియమించాలని ఆమె కోరారు. ఇదే విషయాన్ని జెడ్పీ సీఈఓకు లిఖిత పూర్వకంగా తెలియజేసినట్లు నారాయణమ్మ వెల్లడించారు.

అభివృద్ధి సూచికలపై అవగాహన



విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీల అభివృద్ధి సూచికలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సుకు ఫెసిలేటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధి సూచికల తయారుపై శిక్షణ ఇచ్చారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ఇటువంటి శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణమూర్తి, ఫెసిలిటేటర్లు పాల్గొన్నారు.

జర్నలిస్టుల టోర్నమెంటును విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పులివెందుల: ఈ నెల 14,15వ తేదీలల్లో పులివెందుల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న టోర్నమెంటును విజయవంతం చేయాలని టోర్నీ కన్వీనరు వెంకటరమణారెడ్డి, చైర్మన్ శ్రీనాథరెడ్డిలు కోరారు. వారు మాట్లాడుతూ ఈ టోర్నీలో సుమారు 25జిల్లాల నుంచి జర్నలిస్టులు పాల్గొనే అవకాశం ఉందన్నారు. టోర్నీ ప్రారం భోత్సవ కార్యక్రమానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డి హాజరవుతారన్నారు. జర్నలిస్టుల కు క్రీడల ద్వారా మానసిక ఉల్లాసాన్ని నింపేందుకు దేశవు ఆధ్వర్యంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తారన్నారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ టోర్నీని జయప్రదం చేసేందుకు జర్నలిస్టులందరూ కృషి చేయాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మరియు జై భీమ్ మాల మహాసేన అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్ జన్మదిన సందర్భంగా వైఎస్సార్సీపీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ చైతన్య ఆధ్వర్యంలో స్థానిక దేవుని కడపలోని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు నోట్ పుస్తకాలు పెన్నులు పెన్సిల్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైఎస్సార్సీపీ నగర అధ్యక్షులు నారపరెడ్డి సుబ్బారెడ్డి పాల్గోని పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ సునీల్ కుమార్, రామకృష్ణ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజధాని తరలింపు నిర్ణయం చారిత్రక తప్పిదం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నుంచి విశాఖకు తరలించాలని వైసీపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చారిత్రక తప్పిదమన్నారు. వేంపల్లెలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం రాజధాని రాష్ట్ర ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా, అనుకూలంగాను ఉందన్నారు. అప్పటి ప్రతిపక్షనేతగా జగన్ తాము అధికారంలోకి వచ్చినా రాజధాని అమరావతి నుంచే పాలన సాగిస్తామని ప్రజాస్వామ్యం వంటి దేవాలయంలో చెప్పారన్నారు. తాను అమరావతిలోనే ఇళ్లు కూడా నిర్మించుకున్నానని వాగ్దానం చేశారన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అంశంలో రూటు మార్చారన్నారు. ఇంత వరకు మూడు రాజధానుల పేరిట కాలం గడిపారన్నారు. ఈ విషయంలో ప్రజలు తిరస్కరించడంతో జగన్ మిన్నుకుండిపోయారన్నారు. ఇప్పుడేమో దసరా నుంచి తాను విశాఖ రాజధానిగా పాలన సాగిస్తారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. విశాఖ రాజధాని వల్ల ఎక్కువగా నష్టపోయేది రాయలసీమ ప్రజలే అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విభజన అంశాలలో ప్రధానమైన ప్రత్యేకహోదా, పోలవరం నిర్మాణ బాధ్యత, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లా అభివృద్ధి కోసం బుందేల్ఖండ్ తరహాలో ప్రత్యేకహోదా వంటి అంశాలపై కేంద్రంతో పోరాడాలని జగన్కు సూచించారు. 2022 మార్చిలో రాజధానిని అమరావతిలో కొనసాగించాలని కోర్టు ఇచ్చిన తీర్పును తులసిరెడ్డి గుర్తుచేశారు. కావున ఇప్పటికైనా రాజధాని అమరావతి నుంచి విశాఖకు తరలించాలనే నిర్ణయాన్ని వైసీపీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

రూ.4లక్షలతో జగనన్న కాలనీ రహదారి
ఎమ్మెల్యే సుధీర్ చొరవతో పనులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధి వైజంక్షన్ సమీపంలో గల జగనన్న కాలనీ ప్రధాన రహదారిని రూ.4లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు రెండు రోజుల్లో పనులు ప్రారంభం కానున్నట్లు పురపాలిక అధికారులు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు కాలనీకి సంబంధించిన ప్రధాన రహదారి అధ్వాన్నంగా మారిన నేపథ్యంలో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన సామాగ్రిని తీసుకువెళ్లే సమయంలో వాహనాలు బురదలో కూరుకుపోయిన విషయం తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్రెడ్డి చొరవ మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్రెడ్డి సూచనలతో రూ. 4లక్షలతో రహదారి ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. నాపరాళ్ల పెచ్చుతో చదును చేసి వాటిపై గ్రావెల్, కంకరకు సంబంధించిన చిప్స్తో రహదారి ఏర్పాటు చేయనున్నారు. పనులు పూర్తయితే రహదారి సౌకర్యం ఏర్పడుతుంది.

ప్రజల ఆరోగ్యానికి సురక్ష వరం లాంటిది

విశాలాంధ్ర - చెన్నూరు : ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తోందని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అన్నారు. గురువారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని లక్ష్యంతో పాలన సాగిస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహించి ఆయా గ్రామాలలోనే ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం లాంటిదని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు .వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. అనంతరం జిల్లా వైద్యాధికారి నాగరాజు గారితో కలిసి ఆయన రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం వైయస్సార్ కంటి వెలుగు ద్వారా అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఈరోజు 500 మంది రోగులకు వైద్య సేవలు అందించడం జరిగింది. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను గుర్తించి ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్ర చికిత్సలు చేయించేందుకు పెద్ద ఆసుపత్రులకు సిఫారసు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి(చిన్న) మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జి ఎన్ భాస్కర్ రెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు అల్లీ శ్రీరామమూర్తి, ఆరవేటి శ్రీనివాసరాజు కో ఆప్షన్ నెంబర్ వారిష్, సర్పంచ్ కళ్యాణ్, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటసుబ్బయ్య ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ తహసిల్దార్ పఠాన్ అలీ ఖాన్ ఏపిఎం గంగాధర్, రామసుబ్బారెడ్డి, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పంపిణీ చేయండి

విశాలాంధ్ర-వేంపల్లె: తమకు రేషన్ బియ్యం పంపిణీ చేయాలని 12వ వార్డు ప్రజలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12రోజులు కావస్తున్నా ఇంత వరకు తమకు రేషన్ బియ్యం సరఫరా చేయలేదన్నారు. రేషన్ సరుకులు పంపిణీ చేసే వాహనం కోసం ఎదురు చూస్తున్నా ఇంత వరకు దరిదాపుల్లోకి రాలేదన్నారు. కనీసం ఎప్పుడొస్తుందో కూడా తెలియదని, ఆ మేరకు వాలంటీర్లు కూడా రేషన్ బియ్యం వాహన రాక చెప్పలేదన్నారు. ఇలా ప్రతి నెలా ఎన్నాళ్ళు ఎదురు చూడాలో అర్థంకాలేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయమై ఆమ్ఆద్మీపార్టీ కో ఆర్డినేటరు రహంతుల్లా 12వ వార్డు ప్రజలను కలుసుకుని వారి సమస్యల పట్ల స్పందించారు. ఆయన మాట్లాడుతూ అదిచేశాం ఇది చేశామనే గొప్పలు తప్ప ఇంత వరకు వైసీపీ ప్రభుత్వం సాధించిందేమీలేదన్నారు. 1,2 తేదీలల్లో అందాల్సిన రేషన్ బియ్యం ఇంత వరకు అందలేదంటూ రాష్ట్రంలో సుస్థిర పాలన సాగుతుందా అనే అనుమానం వస్తోందన్నారు. కనీసం రేషన్ బియ్యం పంపిణీపై అధికారుల పర్యవేక్షణ కూడా లేకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి 12వ వార్డులో రేషన్ బియ్యం పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

నేత్రదానం చేసిన ఎన్వి శేషయ్య

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందులకు చెందిన నారాయణ గారి వెంటక శేషయ్య గురు వారం నేత్రదానం చేశారు. శేషయ్య గురువారం మృతి చెందడంతో ఆయన భార్య సుబ్బలక్ష్మమ్మ, సోదరి సుబ్బరత్నమ్మ, కుమారుడు చంద్రశేఖర్, కోడలు త్రివేణి, , మనుమడు భార్గవ్లు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహితఅమృతహస్తం సేవా సమితి, నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షుడు రాజుకు కబురు పంపారు. దీంతో టెక్నీషియన్ హరీష్తో ఆయన కలిసి మృతుడి గృహం వద్దకు వెళ్లి కార్నియాలను సేకరించారు. వాటిని హైదరాబాద్ అగర్వాల్ ఆసుపత్రి కి తరలించినట్లు రాజు వెల్లడించారు. రాజు మాట్లాడుతూ రాజు మాట్లాడుతూ కుటుంబ సభ్యులు లేదా ఎవరైనా మరణించినట్లతే 9966509364 అలాగే 7093204537 సెల్ నంబర్లకు సమాచారం అందిస్తే తాము పార్థివదేహం నుంచి కార్నియాలను సేకరిస్తామన్నారు. మనిషి మరణానంతరం మట్టిలో కలిసిపోయే నేత్రాలను దానం చేయడం వల్ల ఇరువురికి చూపును ప్రసాదించినవారవుతారన్నారు. దీని వల్ల అంధ రహిత సమాజంగా తీర్చిదిద్దవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అపోహలు వీడి అవగాహన కలిగి ప్రతి కుటుంబం సంప్రదాయంగా అలవరచుకోవాలని కోరారు. నేత్రదానం కోసం సహకరించిన శేషయ్య కుటుంబ సభ్యులకు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఎల్ఐసి సీనియర్ ఏజెంటు చంద్రమౌళి, రజనీ ఫ్యాన్సీస్టోర్ యజమాని రజనీకుమార్లకు అభినందనలు తెలిపారు.

పాత పెన్షన్ను పునరుద్దారించాలి

విశాలాంధ్ర-వేంపల్లె: ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పాత పెన్షన్ను పునరుద్ధరించాలని యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, కార్యదర్శి చెరుకూరు శ్రీనివాసులు, సీపీఎస్ జిల్లా కన్వీనరు చిట్టిపోయిన సుదర్శన్, యూటఎఫ్ నాయకులు టివి రమణ, వన్నూరు బాషా, బాబు, మునికృష్ణ, ఉఆధ్యాయులు భాస్కర్రెడ్డి, సతీష్, రామ కృష్ణారెడ్డి, చంద్ర మోహన్రెడ్డి, మహబూబ్బాషాలు డిమాండ్ చేశారు. ఈ విషయమై వారు గురువారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో పోస్టు కార్డు ఉద్యమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రతిపక్షనేతగా వైఎస్ జగన్ తాము అధికారంలోకి రాగానే వారం రోజుల్లో సీపీఎస్ను రద్దు చేసి పాత పెన్షన్ను పునరుద్దరిస్తామని హామీనిచ్చారన్నారు. కానీ ఇంత వరకు ఆ హామీ నెరవేరలేదన్నారు. అలాగే 2003 డిఎస్సీ ఆరికి వెంటనే పాతపెన్షన్ వర్తింప చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి స్పందించని పక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-లింగాల: లింగాలలో శుక్రవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల యందు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయనున్నట్లు బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహేశ్వరరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ శిబిరంలో జిఆర్బిఎస్, బిపి, ఇసిజి , 2డి ఎకో సంబంధించిన వాటికి వైద్యపరీక్షలు నిర్వహిస్తారన్నారు. గెండెనొప్పి, గుండెదడ, ఆయాసం, కళ్లు తిరగడం, గెండులో మంట కలగటం, చాతిలో బరువుగా ఉండటం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లు వాపురావడం, చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉన్న వారు వైద్యులను సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

IN THE COURT OF THE HON'BLE I st ADDL DIST JUDGE: KADAPA
M.V.O.P. No.442/2018
Kalluru Sai Kumar ....Petitioner
//VS//
Tholisaku Saroja, w/o Late Yesupadam, Aged about 40 years, R/o D.No. 4/441, Yerragudipalyam (vill), Pulivendula Town, Kadapa Dist. ....Respondent No.4

ప్రకటన

ఇందుమూలంగా తెలియచేయడము ఏమనగా వాదికి పై ప్రతివాది యొక్క టిప్పర్లారీ ఆక్సిడెంటులో కలుగజేసిన గాయములకు గాను, వాది, పై ప్రతివాది పైన దాఖలు చేసిన పిటీషను వాయిదా 19.10.2023వ తేదిన వున్నది. కావున పై ప్రతివాది 19.10.2023వ తేదిన ఉ॥ 10.30 గంటలకు పై కోర్టు నందు ఖుద్దునగానీ మీ తరపున వకీలు ద్వారా గానిహాజరై ఆక్షేపణలు వున్నయడల తెలుపుకోవలెను. లేనియడల పరోక్షముగా తీర్మానించబడును.

యం. రామాంజనేయ రెడ్డి,
అడ్వకేట్, కడప

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా

'మడితాటి'కి ప్రధాని మోడీ నుండి ప్రశంసాపత్రం

విశాలాంధ్ర-సంబేపల్లి : సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న మడితాటి నరసింహారెడ్డికి గురువారం ఉదయం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నుండి ప్రశంసా పత్రం అందింది. విద్యార్థులలో ఒత్తిడి లేని వాతావరణాన్ని కల్పించ దానికి నిర్వహించిన 'పరీక్ష పే చర్చ' కార్యక్రమంపై ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి విలువైన సూచనలు చేశారని అందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ప్రశంసా పత్రంలో ప్రధానమంత్రి పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి కలలు కనేలా, ఆ కలలను సాకారం చేసేందుకు అతని సామర్థ్యాలను సక్రమంగా ఉపయోగించేలా ఉపాధ్యాయులు మార్గదర్శకత్వం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ దేశం కోసం, విద్యార్థుల అభివృద్ధి కోసం 'పరీక్షా పే చర్చ' కార్యక్రమంలో తాను పంచుకున్న ఆలోచనలు, అభిప్రాయాలు చాలా విలువైనవని పేర్కొంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నుండి ప్రశంసాపత్రం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రశంసాపత్రాన్ని తన జీవితంలో అత్యంత విలువైనదిగా భావిస్తానన్నారు.

ఉరి వేసుకుని చేనేత కార్మికుడు బలవన్మరణం

విశాలాంధ్ర -మదనపల్లి : బుధవారం రాత్రి నీరుగట్టువారి పల్లిలో స్థానిక మాయాబజార్లో కాపురం ఉంటున్న శీలం పరశురాం కుమారుడు శీలం సాయి నాథ్ (30) ఆర్థిక ఇబ్బందులు కారణంగా జీవితంపై విరక్తి చెందాడు పోలీస్. కథల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నీరుగట్టువారి పల్లెలోని రామిరెడ్డి లేఅౌట్ లోనికి వెళ్లి అక్కడ ఓ ఇంటిలో మోల్డింగ్ కమ్మికి చీరతో ఉరి వేసుకుని మృతి చెందాడనీ పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వెంకటరమణారెడ్డికి ఎమ్మెల్యే ఘన నివాళి

విశాలాంధ్ర -మదనపల్లి : గుర్రంకొండ మండలం నడిమికండ్రిక గ్రామం వరపన వారి పల్లి కి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడూ వెంకట్ రమణారెడ్డి గురువారం మదనపల్లి తన నివాసంలో హఠాత్ మరణం చెందడంతో విషయం తెలుసుకున్న పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి మదనపల్లి మాజీ శాసనసభ్యులు డాక్టర్ తిప్పారెడ్డి మృతదేహాన్ని నివాళులర్పించారు ఈ సందర్భంగా చింతల మాట్లాడుతూ ఎల్లప్పుడూ తమ కుటుంబం తో స్నేహభావం కలిగిన మంచి ఆప్తుని కోల్పోయామని తెలిపారు అతని ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులకు ప్రాగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల నాయకులు సుధీర్ రెడ్డి ప్రకాశ్ రెడ్డి రాజశేఖర్ నాయుడు పాల్గొన్నారు.

14 మద్యం బాటిల్లు పట్టివేత

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ బీసీ కాలనీ వద్ద అక్రమంగా తీసుకు వెళుతున్న 14 మద్యం బాటిల్లను మహిళ పుష్పగిరి రమాదేవిని గురువారం అరెస్ట్ చేసి బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచపల్లి పంచాయతీ. గంగనేర్ కోటర్స్ చెందిన పుష్పగిరి రమాదేవి రామాపురం మండల కేంద్రం నుంచి రాచపల్లికి 14 మద్యం బాటాలను తీసుకు వెళ్తుండగా బీసీ కాలనీ పరిధిలోని గంగనీరు క్రాస్ వద్దకు రాగానే ముందస్తు సమాచారంతో తమ సిబ్బంది వెళ్లి దాడి చేసి అమే వద్ద ఉన్న 14 మద్యం బాటాలను స్వాధీనం పరుచుకొని ఆమెను అరెస్ట్ చేసినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- రామాపురం : మండలం హసనాపురంలోని శ్రీ గంగా భవాని సమేత మూలస్థానేశ్వర స్వామి ఆలయంలో శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు గావించారు. ఎంఎల్ఏ చేత ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహింపచేసి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందచేశారు.వర్షాలు సంవృద్దిగా కురిసి రైతులు ,ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.అనంతరం గడప గడప కు మన ప్రభుత్వంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. , మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథ రెడ్డిమాజీ ఎంపీపీ జనార్దన్ రెడ్డి జెడ్పిటిసి మాసన్న వెంకటరమణ సీనియర్ నాయకులు పప్పిరెడ్డి మహేశ్వర రెడ్డి,మాజీ సర్పంచ్ రాజారెడ్డి, చలమారెడ్డి,నాగేంద్ర రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి,వైస్ ఎంపిపి లు రవిశంకర్ రెడ్డి, బాబు, సర్పంచులు అయోధ్యాపురం నాగభూషన్ రెడ్డి, వెంకటరెడ్డి, యువజన విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, టడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ అంజనేయులు, మాజీ ఎంపిపి నక్కా నారాయణ, మురళీ మోహన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఇరుగుల్ రెడ్డి,దృశ్య కళలు హుసేన్, ఆదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి ఆహ్వాన పత్రిక అందజేసిన ఆర్యవైశ్య సంఘం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని పాతబజారులో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఈనెల 15 నుండి జరగబోయే శరన్నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రిక ను బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు కు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గునిశెట్టి రమేష్, కామిశెట్టి పార్థసారధి, మేడా వెంకటసుబ్బయ్య,కంబం నరసింహులు, లక్ష్మినారాయణ, పెడబల్లి శరత్,చలపాటి హరినాథ్,నరసయ్య తదితరులు దశర ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో ఉన్నారు.

సంపదతో కొనలేనిది జ్ఞానం

విశాలాంధ్ర-రాయచోటీ: మన మన స్కులలో ఉన్న పాత అనుభవాలతో క్రొత్త అనుభవాలను జోడించి సరిక్రొత్త విషయాలను కనుగొనుటమే జ్ఞానం అని మానవత అధ్యక్షులు చింతం రెడ్డి వెంకట్రామరెడ్డి, చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి పేర్కొన్నారు. పట్టణం లోని ప్రతిభా జూనియర్ కళాశాలలో గురువారం మానవతా సంస్థ ఆధ్వర్యంలో నైతిక విలువల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జన్మనిచ్చిన తల్లిదండ్రులతో పాటు విద్యను నేర్పే గురువులను గౌరవించాలన్నారు.ఆపదలో ఉన్న వారికి తమవంతు సహాయ సహకారాలు అందించేలా సానుభూతి తెలియచేయడం కూడా మానవత్వమే అని కొనియాడారు.ఉన్నతమైన స్థాయికి ఎదిగేందుకు ఇంటర్ మీడియట్ విద్యతో పాటు డిగ్రీ,బీటెక్ చాలా ముఖ్యమైనదన్నారు. విద్యార్థులు గురువులను గౌరవిస్తూ వారు చెప్పే విద్యను కూలంకుషంగా అర్థం చేసుకొని భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి చేరుకుని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ,విద్యను నేర్పిన గురువులకు మంచి పేరు తేవాలన్నారు.మీరు మంచి స్థాయికి ఎదిగినప్పుడు సమాజానికి ఏదో ఒక విధంగా ఉపయోగపడాలన్నారు.అనంతరం మానవత నైతిక విలువల పై ఉత్తమ ప్రతిభ కనబర్చిన సీనియర్ ,జూనియర్ విద్యార్థులకు యు. తపస్వినీ,యం గుణశేఖర్,యన్ హజీర మానవత ప్రశంస పత్రాలతో పాటు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం

విశాలాంధ్ర -రామసముద్రం: జగనన్న సురక్ష పేద ప్రజలకు వరమని సర్పంచులు ఇంజమ్ వెంకటరమణ జింకల చరణ్ నవిత ఎంపీపీ కుసుమ కుమారి వైస్ ఎంపీపీ గంగాధర్ నాయుడు వెంకట రమణారెడ్డి తెలిపారు. జగనన్న సురక్ష గురువారం మండలంలోని కమ్మవారిపల్లె సచివాలయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజల వద్దకు వైద్య సేవల ను తీసుకొచ్చేందుకు ఈ పథకం ప్రవేశపెట్టిందని కొనియాడారు. అన్ని రకాల వైద్య సేవలు ఈ శిబిరంలో వైద్యులు అందిస్తారని చెప్పారు ప్రజలు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి ఎగ్జిక్యూటివ్ మెంబర్ కృష్ణారెడ్డి మండల కన్వీనర్ నందకుమార్ రెడ్డి ఎంపీడీవో నారాయణస్వామి వివిధ శాఖల అధికారుల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు చెంబకూరు విద్యార్థి

విశాలాంధ్ర- రామసముద్రం: మండలంలోని చెంబకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న చందు బుధవారం కుప్పం మండలం టి.నదుమూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్ 17 ఉమ్మడి చిత్తూరు జిల్లా త్రోబాల్ పోటీలలో ప్రత్యేక ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణుప్రియ తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు దిలీప్ కుమార్ ,మంజుల సహకారంతో పోటీలలో ప్రత్యేక ప్రతిభ కనబరచినట్లు విద్యార్థి తెలిపారు.

జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ

విశాలాంధ్ర-పీలేరు: అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం గురువారం పీలేరు మండలంలోని జడ్పీ ఉన్నత పాటశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. మొదటిగా మండలములోని ఎనుములవారి పల్లి జడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పదవ తరగతిలో విద్యార్థుల తెలుగు సామర్థ్యం పరీక్షించారు. ఎనిమిదో తరగతి విద్యార్థులను ఇంగ్లీష్ భాష సామర్థ్యాన్ని పరీక్షించారు. ఐరన్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని కోటపల్లి జడ్పీ బాలికోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఎనిమిదవ తరగతి విద్యార్థులతో తాను హిందీ లోనే మాట్లాడి వారి హిందీ భాష ప్రావిణ్యతను పరీక్షించారు. పదవ తరగతి విద్యార్థుల ఇంగ్లీష్ భాష ప్రావిణ్యత పరీక్షించారు . రక్తహీనత గల విద్యార్థులకు ప్రతిరోజు మధ్యాహ్నం,రాత్రి భోజనం తర్వాత ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు తినే విధంగా చూడాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తంతోపాటు మండల విద్యాశాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి, ఎం.ఈ. ఓ-2 పద్మావతి, ఎనుములవారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి,బోధనా సిబ్బంది అమర్నాద రెడ్డి,మస్తాన్ సాహెబ్, కోటపల్లి బాలికోన్నత పాటశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డి బాబు రెడ్డి, బోధనాసిబ్బందివై.రెడ్డెప్పరెడ్డి,కృష్ణవేణి, నాగరాణి,శైలజ, సుధాకర్ బాబు, మధులత, రామకృష్ణ, ఉదయశ్రీ, అల్లా బక్షు, సి ఆర్ పి అశోక్ పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష

విశాలాంధ్ర -సుండుపల్లె : ప్రజారోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని సుండుపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. సుండుపల్లి మండలంలోని ముడుంపాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు. సుండుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్య రక్షణ లక్ష్యంగా అమలు చేస్తున్న ఆరోగ్య సురక్షతో అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఇది ప్రజారోగ్యంపై సీఎం జగనన్నకు ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన వారితో ముఖాముఖిగా మండల నాయకులు మాట్లాడారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు మీ ఆరోగ్య భద్రతకు సంబంధించి ఎటువంటి పరీక్షలు నిర్వహించారు.మీకు సంతృప్తికరంగా ఉందా? అంటూ వైద్య సేవలు పొందుతున్న ప్రజలతో ముఖాముఖి మాట్లాడి ఆరా తీశారు. కంటి పరీక్షలు చేస్తున్న వారి వద్దనే ఉండి వారికి మందులను అందజేశారు.ప్రతి గ్రామంలో ఇద్దరు వైద్యులతో రెండు పర్యాయాలు పర్యటించి ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకుంటారన్నారు. ఇప్పటికే ఫ్యామిలీ డాక్టరు కాన్సెప్ట్ అమలు చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల ఇంటికే వచ్చి బీపి, షుగర్, మలేరియా, డెంగ్యూ వంటి 7 రకాల వైద్య పరీక్షలు చేస్తున్నారని పేర్కొన్నారు. మెరుగైన వైద్యంతో పాటు నాణ్యమైన మందులు ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అవసరం అయిన వారికి ఆరోగ్యశ్రీ పథకంతో శస్త్రచికిత్సలు చేయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఎం.రామస్వామిరెడ్డి, జడ్పిటిసి ఇస్మాయిల్, ఎంపీపీ రాజమ్మ, జెసిఎస్ కన్వీనర్ రెహమాన్ ఖాన్, ముడుంపాడు సర్పంచ్ ఎం.రాణిమ్మ, సుండుపల్లి-1 ఎంపీటీసీ నసీమ భాను,టి.సుండుపల్లి మండల సోషల్ మీడియా కన్వీనర్ సయ్యద్ సల్మాన్, రాష్ట్ర బీసీ డైరెక్టర్ రాజు, సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మండల సోషల్ మీడియా కో కన్వీనర్ వినోద్ నాయక్, వెంకటరామిరెడ్డి, లోకేష్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'తో అందరికీ వైద్యం

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'జగనన్న ఆరోగ్య సురక్ష'సురక్ష కార్యక్రమం ద్వారా అందరికీ వైద్యాన్ని అందిస్తున్నట్లు ఎమ్మెల్యే సోదరుడు ,మాజీ జడ్పిటిసి చింతల శివానందరెడ్డి అన్నారు. వాల్మీకిపురం పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమ నిర్వహణలో రాష్ట్రం దేశంలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఉప సర్పంచ్ కేశవరెడ్డి, ఆర్ బికే చైర్మన్ నీళ్ల భాస్కర, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీధర్ రాయల్ , ఎంపీడీవో షబీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం పేదలకు వరం లాంటిదని, ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రతి జబ్బుకు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వైద్యం అందక అనారోగ్యంతో అవస్థలు పడుతున్న వారికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సంజీవినిగా ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార శిబిరం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు చింతల వివేకానంద రెడ్డి , రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, సర్పంచ్ గంగులమ్మ, పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్, నాయకులు మదనమోహన్ రెడ్డి , రఘు, రాజేష్ ,వైద్యాధికారులు , సచివాలయ, వైద్య, పంచాయతీ, అంగన్వాడి సిబ్బంది , వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉజ్వల గ్యాస్ కనెక్షన్లను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-రామాపురం: ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ గ్యాస్ రాయలసీమ సంయుక్త కార్యదర్శి సి వి సుబ్బారెడ్డి తెలిపారు. మండలంలోని హసనపురం ప్రభాకర్ ఇండియన్ గ్యాస్ కార్యాలయంలో గురువారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి. రామాపురం. వీరబల్లి మండలాలలో గ్యాస్ లేని నిరుపేదలు ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ను దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. ప్రతి ఊర్లో ఉజ్వల ప్రధానమంత్రి గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబంలోని యజమాని మహిళలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు తోపాటు బ్యాంక్ అకౌంట్. రేషన్ కార్డ్. కుటుంబంలోనే అందరి ఆధార్ జిరాక్సు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ గ్యాస్ లు సీరియల్ ప్రకారంగా ఇవ్వడం జరుగుతుం దని ఆయన అన్నారు. అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేడు రైతుభరోసా కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - రామాపురం : మండలంలోని కసిరెడ్డి గారి పల్లె పంచాయతీ సూర్య నారాయణపురం సచివాలయం నందు శుక్రవారం నూతనంగా నిర్వ హించినరైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ప్రారంభం చేస్తున్నట్లు లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి. శ్రీమన్నారాయణ స్కూల్ యజమాని రేఖం నారాయణ సర్పంచ్ రఘు రామ్ మాజీ సర్పంచ్ అర్ల సుబ్బయ్య తెలిపారు.

ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా శివప్రసాద్

విశాలాంధ్ర-రాయచోటి: భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా అన్నమయ్య జిల్లా అధ్యక్షు నిగా రేపన శివప్రసాద్ ఎంపిక చేసినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ గురువారం తెలిపారు. ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా రెండవ సారి రేపన శివప్రసాద్ ను ఎంపిక చేయడం జరిగిందన్నారు .ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రెండవసారి నాకు ఈ బాధ్యత అప్పగించిన జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ కు ఓబిసి మోర్చాల రాష్ట్ర అధ్యక్షుడు గోపి శ్రీనివాస్ కు రాయలసీమ జోనల్ ఇంచార్జ్ బిట్ర శివ నారాయణ కు జిల్లా ఇన్చార్జి చంద్రమౌళి కి నా ఎంపికకు సహకరించిన ఓబీసీ మోర్చా పూర్వ జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బిజెపి పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయక పార్టీ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానన్నారు.

అంజుమ్ సారా పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మండిపల్లి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: గురువారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోనే, సుద్దల వాండ్ల పల్లి రోడ్డులో ఉండే ముస్లిం సోదరుడు రాముడన్న అభిమాని షేక్ సఫాన్ కూతురు అంజుమ్ సారా పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని రాయచోటి టిడిపి నియోజకవర్గ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన్ను సన్మానించారు. ఈయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

ఎన్జీవోల పనితీరుపై సమీక్ష సమావేశం

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలోని స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు గురువారం ఐ సి టి సి సెంటర్ లో కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ యేసు రత్నం ఎన్జీవోల పనితీరును గురించి ఐసిటిసి కౌన్సిలర్ వెంకటసుబ్బయ్యను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎన్జీవోలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ వర్కర్లు ఫీల్డ్ లో ఏ విధంగా పనిచేస్తున్నారో అనే అంశాన్ని అడగడం జరిగింది. హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాప్తి నివారణలో ఎలాంటి తగు చర్యలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమా నికి ఏసురత్నం అలాగే ఐసిటీసీ కౌన్సిలర్ సుబ్బయ్య. సిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పీలేరు: అన్నమయ్యజిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ కు పుట్టినరోజు శుభాకాంక్షలను పీలేరు తహసీల్దా ర్ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ గిరీషా పీఎస్ తన పుట్టినరోజు సందర్భంగా సతీసమేతంగా తిరుమల తిరుపతి దేవస్థానం కలియుగ వెంకటేశ్వర స్వామిని దర్శించు కొని, తిరుగు ప్రయాణంలో ఆయన పీలేరు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో అల్పాహారం తీసుకొన్నారు.సమాచారం అందుకున్న పీలేరు తహసీల్దార్ తమ సిబ్బందితో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ చేరుకొని కలెక్టర్ గిరీషా కి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. కలెక్టర్ గిరీషా పీఎస్ తన జన్మదినాన్ని తెలుసుకొని శుభాకాంక్షలు తెలియ జేసిన తహశీల్దార్ ధనంజేయులు,రెవెన్యూ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రోడ్డు మార్గాన కలికిరి వెళ్లారు.

మద్యం అవినీతిపై సిబిఐ దర్యాప్తుకు సీఎం సిద్ధమా!

విశాలాంధ్ర - రాజంపేట: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మద్యం అవినీతి కుంభకోణంపై సిబిఐ దర్యాప్తుకు దమ్ముంటే సీఎం జగన్మోహన్ రెడ్డి సహకరించాలని అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వైకాపా సలహాదారులు సజ్జల రామ కృష్ణారెడ్డి అంబటి రాంబాబులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి పై మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలకు సవాల్ విసిరారు. గురువారం సాయంత్రం రాజంపేట బిజెపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన మద్య నిషేధం హామీని విస్మరించడమే కాకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత తన సొంత కంపెనీలలో నకిలీమద్యం ను తయారుచేసి 20 రూపాయల కూడా విలువ చేయని మద్యం బాటిల్లను రెండు వందల రూపాయలకు విక్రయిస్తూ లక్షల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. ఈ అవినీతిని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి స్వయంగా మద్యం షాపులను తనిఖీ చేసి అక్కడ జరిగిన అవినీతిని మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తే ఆమెపై వైకాపా నాయకులు లేనిపోని ఆరోపణ చేయడం తగదన్నారు. దమ్ముంటే మద్యం అమ్మకాల పైన సిబిఐతో దర్యాప్తు చేయించేందుకు ముఖ్యమంత్రి సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు. బిజెపి ఒక వ్యక్తికి, మరొక పార్టీకి జపం చేసే పార్టీ కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ నందలూరు మండల ఇన్చార్జ్ ఆదినారాయణ, రాజంపేట మండల అధ్యక్షులు ప్రభావతి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సునీత నారాయణ, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

18 నుండి వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండలం కె.బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ కేంద్రంలో అహ్లాదకర ప్రదేశంలో వెలసిన శ్రీశ్రీ శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు 18 అక్టోబర్ 2023 బుధవారం రోజు నుండి 23 సోమవారం వరకు ఆరు రోజులు పాటు అంగరంగ వైభవంగా జరుగుతాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. 18 వ తేదీ బుధ వారం సాయంత్రం అంకురార్పణము, 19వ తేదీ గురువారం ధ్వజారో హణము, శేషవాహనము, హంస వాహనము, 20వ తేదీ శుక్రవారం సింహవాహనం, చంద్రప్రభ వాహనం, 21వ తేదీ శనివారం గజవాహనం, ఎదురుకోలు ఉత్సవం, కల్యాణోత్సవం, గరుడవాహనం,22 తేది ఆదివారం గజవాహనం, హనుమంతురాయ వాహనం,అశ్వవాహనం, ప్రణయ కలహొత్సవం, 23న సోమవారం రథోత్సవం, చక్రస్నానం, శ్రీపుష్పయాగం, ధ్వజారోహణం తదితర కార్యక్రమాలు తిరుమల బ్రహ్మోత్సవాలను తలపిం చనున్నాయని గ్రామ పెద్దలు తెలిపారు. వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో ఆలంకరించనున్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయనిర్వహణ పెద్దలు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు.

సీబీఎన్‌కు బెయిల్ రావాలని చౌడేశ్వరికి పూజలు

విశాలాంధ్ర-గాలివీడు: మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కు బెయిల్ రావాలని బోరెడ్డిగారి పల్లి తెలుగు యువత చౌడేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.గురువారం చౌడేశ్వరీ అమ్మవారి ఆలయంలో పలు అభిషేకాలు నిర్వహించి చంద్రబాబు నాయుడుకు బెయిల్ రావాలని అమ్మవారికి మొక్కుకున్నారు.మాజీ ఎమ్మెల్యే టీడీపి ఇంచార్జి రమేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిరోజూ పలు ఆలయాల్లో సీబీఎన్ కు బెయిల్ రావాలని ప్రార్థనలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఏ నాగేశ్వరరావు, బూత్ కన్వీనర్లు సాయి ప్రసాద్ రెడ్డి, శివశంకర్,తెలుగుయువత నాయకులు వీరాంజనేయులు, రమేష్,బాలాజీ, ఆంజనేయులు, పద్మనాభయ్య ,ఓబుల్ రెడ్డి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ఎంతో గొప్పది

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రపంచంలో డబ్బు లేకుండా చేయగలిగే అత్యంత విలువైన సహాయం రక్తదానం మాత్రమే అని బ్లడ్ ప్రమోటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ గారు అన్నారు. అన్నమయ జిల్లా రాయచోటి పట్టణ ప్రక్కన లో చికిత్స పొందుతున్న మాయావతి అత్యవసర చికిత్స నిమిత్తం అత్యవసరంగా బీ పాజిటివ్ ప్లేట్లెట్స్ అవసరం అని హాస్పిటల్ సిబ్బంది ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ గారిని సంప్రదించగా సమాచారం ఇవ్వగా రెడ్డయ్య యాదవ్ అనే యువ కుదు చే స్వచ్ఛందంగా రక్తధానము చేయించిన జాతీయ రక్త ప్రమోటర్ హెల్పింగ్ హ్యాండ్స్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ గారు మరియు కమిటీ కీలక సభ్యులు నవాజ్ పాల్గొన్నారు. అత్యవసర సమయంలో ప్లేట్లెట్స్ దానం చేసిన రెడ్డయ్య యాదవ్ గారిని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది, ట్రస్ట్ సభ్యులు, సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

వేతనాల సమస్య పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్రంలోని ఉర్దూ అకాడమీ ఉద్యోగుల వేతనాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు . గురువారం వాల్మీకిపురంలో జరిగిన అన్నమయ్య జిల్లా ఉర్దూ అకాడమీ ఉద్యోగుల సమావేశంలో వేతనాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. పాతికేళ్ల నుంచి పనిచేస్తున్నా తమకు వేతనాలు పెంచడం లేదని, ఉపాధి హామీ పథకం కూలీల కంటే తక్కువగా తమ వేతనాలు ఉన్నాయని, దీంతో కుటుంబ పోషణ కోసం అప్పుల ఊబిలో కూరుకు పోతున్నట్లు తెలిపారు. వేతనాలను పెంచి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ మాట్లాడుతూ ఉద్యోగుల వేతనాల పెంపుకు తమ వంతు పూర్తి సహకారాన్ని అందిస్తామని, ఉర్దూ అకాడమీ బోర్డు సమావేశంలో ఈ విషయమై తీర్మానాన్ని ఆమోదించి చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగులు ఉర్దూ అకాడమీ కుటుంబ సభ్యులని, ఉర్దూ అకాడమీ సేవలు విస్తృతం చేయాలంటే ఉద్యోగులు బాగుండాలని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించి వారి జీవితాలకు భద్రత కల్పించారని , అలాగే వైసీపీ ప్రభుత్వ పాలనలో ఉర్దూ అకాడమీ ఉద్యోగులను 'కన్సాలిడేటెడ్ పే' ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించడం గమనార్హం అన్నారు. అయినప్పటికీ ఉద్యోగుల వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని, వేతనాల పెంపుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సందర్భంగా ఫోను ద్వారా రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ సెక్రటరీ మస్తాన్ వలీ దృష్టికి ఉద్యోగుల వేతనాల సమస్యను తీసుకెళ్లి, బోర్డు సమావేశంలోని అజెండాలో ఉద్యోగుల వేతనాల సమస్యను చేర్చాలని కోరారు. ఉర్దూ అకాడమీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో వాల్మీకిపురం, మదనపల్లె, పుంగనూరు , కలికిరి, గుర్రంకొండ ప్రాంతాల్లోని ఉర్దూ అకాడమీ ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.